**అంతులేని నీరసం నన్నావహించింది. ఉక్రోషం, కోపం, బాధ వాలో అమితంగా చోటు చేసుకున్నాయి. తేలిగ్గా మోసపోయాననే ఉక్రోషం నన్ను వెక్కిరిస్తోంది. ఎంత తెలివిగా డాడీ నన్ను బుట్టలో వేశారు. నా అంత తెలివి తక్కువ దద్దమ్మ, చవట బహుశా ఈ పృథ్వి అంతా గాలించినా దొరకటం కష్టం. ఓ అరగంటసేపు నన్ను నేను తిట్టుకున్నాను అయినా కోపం తగ్గలేదు.**

కాస్సేపు ఏడ్చేద్దామా అనుకున్నాను. కాని ఇంతవరకు ఏడవని వాడిని, ఇరవై ఏడేళ్ళ మగాడ్ని కళ్ళమ్మట నీళ్ళెలా వస్తాయి చెప్పండి? అసలు డాడీతో ఈ ఒప్పందం ఒప్పుకోకుండా ఉండాల్సింది. అసలు అలా అడుగుతారని ముందే ఊహించాల్సింది. మరోసారి నా నెత్తిన ఒక్కటి వేశాను. కాని ఏం లాభం? దెబ్బతగిలింది కాని మాట ఇచ్చి కాదనలేను.

చిన్నతనంలోనే అమ్మను పోగొట్టుకున్న నేను అమ్మానాన్న అందరి ప్రేమను నాన్న దగ్గరే పొందాను. ఆయనే నాకు సోదరుడు స్నేహితుడు కూడా. మొన్న నా పుట్టిన రోజున నేనడిన కోరికను కాదన లేదు. తీర్చేశారు. ఈ రోజు ఆయన పుట్టిన రోజున ఆయన కోరిక నేను తీరుస్తాను. కోరుకొమ్మన్నాను. పెద్ద మనిషిలా. ఆయన ఆ అవకాశాన్ని చక్కగా వినియోగించేసుకున్నారు.

ఆయన కిచ్చిన మాట ప్రకారం ఆయన చెప్పిన అమ్మాయిని పెళ్ళాడేసెయ్యాలి. అసలు పెళ్ళంటే ఎన్నో రకాలుగా ఊహించుకున్న నేను నా బాధ దీనంగా డాడీకి వివరించాను.

కానీ ఆయన నోటినిండా నవ్వేసి "పిల్లను చూస్తే నీకే తెలుస్తుంది. నాకిచ్చిన మాటను వెనక్కి తీసుకోదలిస్తే చెప్పు" అన్నారు.

నేను కసిగా నేలను తన్నుకుంటూ లేచి బయటకు వెళ్ళిపోయాను.

డాడీ నన్ను వెన్నంటి వస్తూనే "రేపే సంబంధం కుదుర్చేసుకొని వస్తాను. బహుశా వచ్చే నెలలోనే వివాహం జరగొచ్చు" అనేసి వెళ్ళిపోయారు.

"ఓహో వినోద్ ఖన్నా." అంటూ నా కిష్టమైన సినిమాయాక్టర్‌ని తలుచుకున్నాను.

ఓ పావుగంటసేపు రకరకాలుగా ఆలోచించాను. "ఆచార్య రజనీష్ ఆశ్రమానికి పోదామా?" అనుకున్నాను. కాని నన్ను పాయింట్ ఫైవ్ అంటారేమోనని ఆ ఆశ వదిలేశా. "సూయిసైడ్!" ఛ. అమ్మాయిలకే అలాంటి ఆలోచన రావాలి. ఎలా? ఎన్ని రకాలుగా చూసినా నాకు ఒక్క ఆలోచన కూడా రాలేదు.

అసలు నా ఆశయాలలో తేలియాడే సుందరి లేడీ జేమ్స్‌బాండ్‌లా ఉండాలి.

కానీ నా పాలిట ఏ మొద్దుముఖం పడబోతోందో. వివరాలు అడగాలంటే ఉక్రోషం, అభిమానం కలసి అసలా ఆలోచననే రానివ్వటంలేదు. ఎవతె వస్తుందో నన్ను అప్పడంలా వేయించేస్తుందో లేక పరమాన్నమే తినిపిస్తుందో.

జీవితం ఎంత విషాదం. గాలిబుడగ లాంటిది. గాలిపటం లాంటిది. కష్టాల కాలవలతో కూడుకున్నది. ఎక్కడో చదివిన వేదాంతం గుర్తుకువచ్చింది. ఏ అమ్మలక్క నన్ను దక్కించుకుని వంటవండేస్తుందో..."రాజ్ బబ్బర్. శక్తి కపూర్" అంటూ వారిని ప్రార్థించారు.

కిటికీ బైట చెట్టుమీద ఏదోపిట్ట డిస్కో లెవల్లో కూస్తోంది.


* * *

ఇప్పటికి నూటయాభై ఆరు సార్లు గదిలో అటూ ఇటూ తిరిగాను. నా కళ్ళల్లో అప్పుడప్పుడు అశ్రువాహిని ప్రసవిస్తూనే ఉంది. హృదయోద్వేగం నా ముఖంలో ప్రతిబింబిస్తోంది. భవిష్యద్విషయ నా ముఖంలో అశాంతి రేఖను సృష్టిస్తోంది. అంతులేని వేదనానలం నాలో ప్రజ్వలిస్తోంది.

నాకు తల్లి, తండ్రి లేరు. నాకు ట్రస్టీగా మా అన్నయ్య ఉన్నాడు. హఠాత్తుగా నిర్ణయించిన వివాహ సంబంధం నా జీవితానికే ఓ పరీక్ష అయింది. నేను చేసుకోనని ఎదిరించవచ్చు. కానీ ఇంత కాలం అన్నయ్య వదినల సంగతి పూర్తిగా అర్థమైపోయింది. వారు నిజంగా స్వార్థపరులు. నాకు ఇంకా ఇరవై రెండేళ్ళు రాలేదు. తల్లీ తండ్రీ లేని కారణంగా నేనింకా మైనర్‌నే. పెళ్ళి చేసేసుకుంటే కొంతైనా నా వాటా ఆస్తి ఇచ్చేస్తారు. లేదా మరో సంవత్సరంలో ఆస్తి కాస్తా గుటకాయస్వాహా చేసే ప్రయత్నంలో ఉన్నారు. అందుకే ఒప్పేసుకున్నా.

కానీ నా కాబోయే భర్తను ఎన్ని రకాలుగానో ఊహించుకున్నాను. అతనెవరో? అతని మనస్తత్వమేమిటో? ఎందుకో నా మనసు ఇష్టంలేని పనిని చేస్తోన్నట్లు ఊరికే చిరాకుగా, ఉక్రోషంగా అనిపించింది. అసలు నాన్నే కనుక వుంటే ఎంచక్కా ఓ పెద్ద ఎలక్ట్రానిక్ కంపెనీ పెట్టేసి కాసియో వాళ్ళను తలదన్నే ఐటమ్స్ ప్రవేశపెట్టేద్దును. కాని నేను మైనర్‌ని. అంతా అన్నయ్య- మంచివాడే కానీ వదిన రాగానే అతనూ మారిపోయాడు.

పోన్లే పెళ్ళి చేసేసుకుంటా. అతడు తెలివైనవాడైతే ఇద్దరం హాయిగా గడిపేస్తాం.



అతను మొద్దైతే? ఏం చెయ్యను? నా మిడ్డీస్ డ్రెస్ బెల్ట్‌కి కట్టేసుకుంటా?పొగరుబోతైతే మాయాబజార్‌లో సావిత్రిలా పెళ్ళిరోజున అతన్ని బాగా ఏడిపించేస్తా. అలా కసిగా అనేకం ఊహించుకున్నాను.

# వసంత్-రేఖ



పి. గోపీచంద్

కాసేపు 'ఛేజ్' నవల చదివాను. తరవాత 'హిందూ' పేపర్లో షేర్లడిఫరెన్స్ చూశాను. తరవాత అలా బైటికి చూశాను. ఇంకేం చెయ్యటానికి ఏం తోచలేదు. మనసంతా అశాంతిగా ఉంది.

తలుపు తీసుకుంటూ వదిన వచ్చింది. ఆమె చేతిలో పట్టుచీర ఉంది. అది మంచం మీద పడేస్తూ "త్వరగా తెములు. ఏంటా ఆలస్యం? అవతల వాళ్ళొచ్చే టైంఅయింది" అని ఉరమిచూస్తూ వెళ్ళిపోయింది.

'భలే! ఈ మాటలు ఏదో తెలుగు సినిమాలో విన్నానే' అనుకున్నాను.

కాస్సేపు అలాగే కూర్చొని తరవాత బాత్‌రూంలోకి దూరి తలుపేశాను.

* * *

మనకి మాత్రం లోపల షవర్ తిప్పిన శబ్దం. దానితో నీళ్ళు జలజలా పడుతూ మెహదీహసన్ ఘజల్స్‌లాగా వినిపిస్తుంది. అంతేకాదు "సింగారం చిందులు వేసే అమ్మాయిల్లారా! బంగారు కలలే కంటున్నారా?" అనే పాట కూడా సన్నగా వినిపిస్తుంది.

దాదాపు ఓ గంట గడిచాక శుభ్రంగా రేమీ సోప్ సగం అరిగిపోయేలా రుద్దేసుకుని ఘుమాయించే సువాసనతో బయటకు వచ్చి దాదాపు మరో గంట చీరతో కుస్తీ పడి ముస్తాబైంది.

* * *

సుమారు ఓ నెల తిరక్కుండానే బిస్మిల్లా ఖాన్ షెహనాయిలా జరిగిపోయింది వివాహం.

రేఖ వసంత్‌ని ఏడిపించలేదు. వసంత్ రేఖకేసి చూడనుకూడాలేదు. ఇద్దరిలో ఒకరికి నిర్లిప్తత, అభిమానం-మరొకరికి కోపం ఉక్రోషం అప్పుడు చోటు చేసుకున్నాయి. ఒకరిమీద ఒకరికి దానితో పూర్తిగా విరుద్ధ భావం ఏర్పడింది.

రేఖ పూర్తిగా మౌన ముద్ర దాల్చింది. ఆమెలోని చలాకీతనం, ఉత్సాహం చప్పున ఊదేసినట్లుగా ఎగిరిపోయాయి. వసంత నిర్లక్ష్య వైఖరిచూసి ఆమె మండిపోయింది. 'ఎంత అహంకారమో! కాస్త మాట్లాడితే విలువ తగ్గిపోతుందా? కొంచెం కూడా మేనర్స్ తెలీదు' అని కోపం తెచ్చుకుంది. అతను తన ఫ్రెండ్స్‌కి పరిచయం చెయ్యటానికి పిలిచినప్పుడు ఏమీ తెలీని తెలివి తక్కువదానిలా కావాలని ప్రవర్తించింది. దానితో ఆమెలో కొంత ఆనందం చోటు చేసుకుంది.

వసంత్‌కి రేఖ మొద్దు స్వభావం పూర్తిగా చిరాకనిపించింది. అతని కలలన్నీ కల్లలై ఆశలన్నీ నిరాశలై, ఉత్సాహం చప్పబడిపోయి, అతన్ని పూర్తిగా నిరాశావాదిగా మార్చేశాయి. రేఖ ప్రవర్తించిన తీరు చూస్తే అతనికి అణువణువునా నీరసం ముంచుకొచ్చింది.

మరో వారం తిరిగాక ఆ నూతన దంపతులు హనీమూన్‌కి వెళ్ళే ప్రయత్నాలు జరిగాయి. వీరు బెంగుళూరు నుంచి కొడైకెనాల్ వరకు ఒక నెల గడపాలి. ఆ తరువాత కాశ్మీర్. అసలు ఈ ప్రోగ్రాం ఎలా నిర్ణయించబడిందంటే రేఖ కోరిక కాశ్మీర్ చూడాలని. దానితో వసంత్ కావలసినంత మొండితనం తెచ్చుకుని ఊటీ అంటూ బయలుదేరాడు.

రేఖ మౌనంగా ఊరుకుంది. ఆమెలో ఉక్రోషం చోటు చేసుకోదేం మరి!?

## లంచం

"ఏమండీ మన టార్చ్‌లైట్ వెలగడం లేదు." చెప్పింది సీత భర్త రామూతో.

లైటు వెనక ఒక పది పైసలు పెట్టి వెల్గించాడు.



"ఎలా వెల్గింది లైటు." అడిగింది లక్ష్మి.

"పదిపైసలు పెడితే వెలిగింది" చెప్పాడు.

"ఈ దేశంలో తయారైనందుకు ఈ టార్చికి కూడా లంచం కావల్సివచ్చింది." అంది లక్ష్మి.

## కేజి

చదువురాని రంగయ్యా వారి పిల్లలను కాన్వెంటులో చదివిస్తున్నాడు. "మీ పిల్లలేమి చదువుతోన్నారు?" అడిగాడు వాళ్ళింటికొచ్చిన గంగయ్య.

"పెద్దవాడు అరకేజి. చిన్నవాడు పావు కేజి చదువుతున్నారు" చెప్పాడు.

"మరి అయితే కేజీకి ఎప్పుడొస్తారు" అడిగాడు గంగయ్య.

—ఐ. ఏ. విక్టర్‌బాబు. రాజమండ్రి

ఎలాగైనా వెళ్ళే ట్రిప్‌లో బాగా విసిగించాలి ఇతన్ని అని మౌనంగా ఒప్పుకుంది.

కారవాన్‌లాగా కారు పైనా డిక్కీలోను సామాన్లు సర్దబడ్డాయి. ఇక ఆ సాయంత్రం బయలుదేరడమే తరువాయి.

* * *

కారులో ప్రయాణం కొనసాగి నాలుగు గంటలైంది. సీరియస్‌గా డ్రైవ్ చేస్తూ కూర్చున్నాడు వసంత్.

రేఖకి అతని సీరియస్‌నెస్ చూస్తే మండుకొచ్చింది. 'పెళ్ళయి ఇన్ని రోజులైనా ఒక్కమాట సరిగ్గా మాట్లాడలేదు. అతనికి మానర్స్ తెలీదు. ఉత్త అహంకారి' అని అద్దంలోంచి మరింత సీరియస్‌గా బయట కేసి చూడసాగింది.

ఆమెకు హఠాత్తుగా పాత సినిమాలో డ్యూయెట్ గుర్తుకొచ్చింది. 'పాత సినిమాల్లో ప్రేమికులు ఒకళ్ళు ఆ చివర. మరొకరు ఈ చివర నుంచుని సీరియస్‌గా మంచి ప్రణయగీతం పాడేసుకుంటారు కాని దగ్గరికి రారు!' రేఖకు నవ్వొచ్చింది.

ఒక్కసారిపడిన బ్రేక్‌కి తూలి అతని మీద పడింది. అతనుకూడా ఉలిక్కిపడ్డాడు. ఇద్దరిలో ఏదో ప్రతికంపన. ఆమె పాత సినిమాలో హీరోయిన్‌లా ఒక్కసారి విషాదంగా అతనికేసి చూసింది.

ఆ చూపుకి వసంత్‌కి చిర్రెత్తింది. 'అన్నీ మొద్దు వేషాలే' అని తిట్టుకున్నాడు మనసులో.

అతని చిరాకు నిండిన మొఖం చూస్తే ఆమెకు ఏడుపొచ్చినంతపనైంది. ట్రాజెడీ సీన్లో హీరోయిన్‌లా వెనక్కు వాలి దీనంగా ఉండే మౌనయాక్షన్‌తో చెట్లకేసి పుట్లకేసి చూస్తూ "అందమైన జీవితం అద్దాలసౌధం. చిన్నరాయి విసిరినా ముక్కలే మిగులునూ" అని మనసులో పాడుకుంది.

అతను ఆమె కేసి ఓరగాచూసి 'పాపం' అనుకుని "వెనకాల బాగ్‌లో సిగరెట్ పాకెట్, లైటర్ ఉంది ఇవ్వు" అని అడిగాడు గంభీరమైన కంఠంతో.

ఆమె హఠాత్తుగా బోల్డంత ఆశ్చర్యపోయింది. తిరిగి 'అంత రాష్‌గా అడక్కపోతే సౌమ్యంగా అడగొచ్చుగా' అనుకొని పాకెట్‌ని వెనక సీట్లోంచి మౌనంగా తీసింది. హఠాత్తుగా ఆమెలో ఓ చిలిపి ఆలోచన వచ్చింది.

అతనికి అందిస్తూ "ఈ చిన్న ఇన పెట్టేనా?" అంది

అతను ఉలిక్కిపడ్డాడు. "ఆమెకు సిగరెట్ లైటర్ అంటే కూడా తెలీదా" అనుకునేసరికి అతని బుర్ర పనిచెయ్యలేదు.

అతను సిగరెట్ అంటించుకుని సీరియస్‌గా పొగవదులుతూ "ఏమన్నా చదువుకున్నావా?" అని అడిగాడు.

ఆ ప్రశ్న ఆమె అభిమానాన్ని దెబ్బతీసింది. ఆమె తల ఊపింది. తిరిగి అతను అడిగేలోపే "నాలుగో తరగతి దాకా చదివాను. తరువాత అమ్మమ్మ వద్దులే అంది. మానేశాను" అంది.

వసంత్‌కి మతిపోయింది. "నువ్వు మీ అమ్మమ్మ దగ్గిర పెరిగావా?" అన్నాడు.

ఆమె లోలోన ఆనందించి, "అవును. చాటపర్రులోనే ఇన్నాళ్ళు పెరిగాను. నాకేమో అమ్మా, నాన్నా లేరుగా మరి" అంది.

అతనికి పిచ్చెక్కినంత పనైంది. "నీకేం తెలుసుళ్ళ?" అన్నాడు.

"వంట బాగా చేస్తాను. కుట్లుకూడా వచ్చు. పాటకూడా వచ్చు. ఒకటి పాడనా?" అంది.

అతనికి కాలు ఏదైనా చెట్టుకు గుద్దేయ్యాలనిపించింది. డాడీమీద విపరీతమైన కోపం ముంచుకొచ్చింది. 'ఆయనకి ఇలాంటి పల్లెటూరిమొద్దు ఎలా నచ్చిందబ్బా' అని ఆశ్చర్యపోయాడు. ఇలాంటి వాళ్ళను మంచిగానే తయారుచెయ్యొచ్చు ఓపిక ఉంటే.

* * *

బెంగుళూరులో ఆ రోజంతా రేఖను తిప్పి చూపించేసరికి అతనికి పూర్తిగా అర్థమైపోయింది. ఆమె నిజంగా పల్లెటూరు మొద్దేనని. పాతకాలపు అమ్మమ్మ పెంపకంలో పెరిగిన ఈమెకు జన్మంతా ధారపోసినా జ్ఞానం, తెలివితేటలు తీసుకురావటం కష్టం. నగలు వేసుకుని పట్టు చీరతో పొడవైన భవనాలని నోరుతెరుచుకుని చూస్తుంటే అతనిలో స్మశాన వైరాగ్యం కనిపించింది.

ఆమె ఇప్పుడు తన భార్య. ఆమె ఎలాటిదైనా భరించాలి. కాని ఎలా! ఎలాగైనా ముందీమెను మార్చాలి అనుకున్నాడు.

ఆ రాత్రి హాయిగా తినేసి నిద్దరపోయింది. వసంత్‌కి ఎడారిలో హైనాల మధ్య ఒంటరిగా వదిలేసినట్లైంది. ఆమె నిద్రపోయాక అతను దాదాపు ఓ గంట ఆలోచించాడు. ఆ తరువాత ప్రశాంతంగా

## ఛాయాదేవి మృతి

ప్రఖ్యాత సినీ నటి శ్రీమతి ఛాయాదేవి సెప్టెంబరు 4 సాయంత్రం మద్రాసులో ఒక నర్సింగ్ హోంలో గుండె పోటుతో మరణించారు. ఆమె వయసు 54 సంవత్సరాలు. ఆమె కొంత కాలంగా అస్వస్థతతో వున్నారు. ఛాయాదేవి భర్త శ్రీ సుబ్బారావు. వారికి ఒక్కరే కుమార్తె.

ఛాయాదేవి అనేకచిత్రాలలో ప్రముఖ పాత్రలు ధరించారు. హాస్య పాత్రలు, గయ్యాళిపాత్రలపోషణలో ఆమె తనదైన ఒక ప్రత్యేకస్థానాన్ని ఏర్పరచుకొన్నారు.

కీర్తిశేషులు గూడవల్లి రామబ్రహ్మం దర్శకత్వంలో నట జీవితాన్ని ప్రారంభించిన ఛాయాదేవి దాదాపు 300 చిత్రాలలో నటించారు. నాలుగైదు తమిళ చిత్రాలలో "చింతామణి" తదితర నాటకాలలో కూడా ఆమె నటించారు.



నిద్దరపోతున్న ఆమెకేసి ఓసారి పరికించి చూశాడు.

* * *

ఉదయపు సూర్యకిరణాలు రేఖను తట్టి లేపాయి. రేఖ లేచి ప్రక్కన చూసింది. అతను లేడు. అతని తాలూకు వస్తువులు కాని. తన తాలూకు వస్తువులు కానీ కనిపించలేదు. దెబ్బతో నిద్దరకాస్తా వదిలిపోయింది. ప్రక్కన టేబుల్‌పైన ఓ లేఖ ఆమెకు కనిపించింది.

ఆమె ఆ లేఖను అందుకుని తాపీగా బెడ్ మీద పడుకుని చదవటం మొదలుపెట్టింది. అందులో....

డియర్ మొద్దూ!

నువ్వింత మొద్దు స్వరూపానివని డాడీకి తెలీదు. అందుకే నాకంటగట్టారు. సరే పెళ్ళంటూ అయిపోయాక ఎన్ని అనుకుని ఏం లాభం? నిన్నొదిలేసి ఇంకొకర్ని చేసుకోవాలనుకోవడం మానవత్వం అనిపించుకోదు. ముందు నీకు లోకజ్ఞానం నేర్పాలి. అందుకే నీ చీరల సరంజామా ఓ రెండు వుంచి మిగిలినవి తీసుకెళ్ళిపోతున్నాను. నువ్వీ ఉత్తరం చదువుతూ వుండే సమయంలో నేను ఊటీలో వుంటాను.

ఓ వేళ నేను చేసిన ఈపని నీవు మోసం చేశానని. దగా చేశానని అనుకుని కోపం తెచ్చుకునేట్లయితే నీవు ఇక్కడ నుంచే మీ అన్నయ్యకు ఫోన్ చెయ్యొచ్చు.

ఆయన వచ్చి తీసుకొని వెళతారు. నా భార్య గొప్ప అందకత్తె కాదు కావాల్సింది. తెలివితేటలు కలిగి వుండాలి. నా అభిప్రాయాలు నీకు తెలీవు. నీవు నీ ధైర్యంతో తెలివి తేటలతో ప్రవర్తించి నా దగ్గరకు వచ్చినా. ఎలాగైనా సరే నా దగ్గరకువస్తే నిన్ను హృదయపూర్వకంగా నా మనసు ఆహ్వానిస్తుంది. నీవు నా దగ్గరకు రావటానికి నీ సొంత ప్రయోగమే వుండాలిసుమా? లేదా మీ అన్నయ్య దగ్గరకు వెళ్ళిపోవచ్చు. దీనివలన నీకు చాలా లోకజ్ఞానం తెలుస్తుందని ఆశిస్తూ.

నీ దగాకోరు మొగుడు
వసంత్

రేఖ ఆ ఉత్తరాన్నిదాదాపు ఓ పదిసార్లు రివిజన్ చేసింది. ఆ ఉత్తరంలోని మాటలు ఆమెలోని ఆనందాన్ని దూరపు కొండలపై దూదిపింజలా తేలిపోయేలా చేశాయి. ఆమె మనసు ఇప్పుడు ఎటువంటి భారం లేక ప్రశాంతంగా ఉంది. ఆమెలోని అనుమానాలన్నీ సీమటపాకాయల్లా పేలిపోయాయి.

ఆమె పటింటి కల్లా రెడీ అయిపోయి దిండుకింద దాచిన పాస్‌బుక్ (బ్యాంక్) తీసుకుని బయలుదేరింది.

అసలింతకీ కథేంటంటే ఓ మూడుసంవత్సరాల క్రిందట రేఖ బి.కాం. చదవటం కోసం బెంగుళూరులో చేరింది. మూడేళ్ళ సర్వీస్‌లో ఆమెకు బెంగుళూరు కొట్టిన పిండి. చదువు ముగించుకుని వచ్చే సమయానికి అక్కడబ్యాంక్‌లో ఆమెపేరున రెండువేలున్నాయి. ఆమె వాటిని డ్రాచెయ్య లేదు.ఇప్పుడు బెంగుళూరు వస్తున్నట్లు తెలిసి ఎందుకైనా మంచిదని పాస్‌బుక్ వెంట తెచ్చుకుంది.

అదీ రోజు ఇలా ఉపయోగపడబోతోందని తెలిసి ఎదురుగా ఉన్న పదిహేనంతస్థుల భవంతి ఒక్క నిముషంలో ఎక్కినంత సంబరపడింది. డబ్బు డ్రాచేసి తనకు నచ్చిన మర్జీనా. మిడ్డీస్ డ్రస్‌లు కొనుక్కుంది.ఆ తరువాత ఊటీకివెళ్ళే ట్రయిన్ టైం కనుక్కొని టికెట్ కూడా కొనేసుకుని తిరిగి హోటల్‌కి వచ్చేసింది.

ఆమె బట్టలు సర్దుకుని హోటల్ బిల్ పే చేసేసి వెంటనే ఊటీకి బయలుదేరింది.

* * *

నీలగిరి కొండల్లో పొగమంచు సోగగా తేలితేలి వస్తోంది. రేఖ మనసు ఆ వాతావరణానికి పులకించిపోయింది. శీతాకాలం కావటంతో కొండలన్నీ పచ్చగా వున్నాయి. అక్కడక్కడ అందమైన కొండపూలు విచ్చుకుని తుషార స్వచ్ఛతకు మెరుస్తున్నాయి.

ఆమె దూరంగా వెండి కరగించి ముచ్చటగా పోసినట్లున్న మేఘాలకేసిచూస్తోంది. ఆమెకు ఇలా ఒంటరి ప్రయాణం విసుగనిపించడం లేదు. ఆమె చిన్నతనం నుంచి అంతా హాస్టల్స్‌లోను ఇతర రాష్ట్రాలలోను గడిపి రావటంలో ఇటువంటి ప్రయాణాలు ఆమెకు వింత అనిపించలేదు. ఆమెకు హిందీ. ఇంగ్లీషు. తెలుగు క్షుణ్ణంగా వచ్చు. భారత దేశంలో. కాశ్మీరంలో వదిలేసినా కన్యాకుమారి చేరగలదు.

ఆమె ఆలోచన పూర్తిగా వసంత్‌మీద కేంద్రీకృతమైఉంది. 'పాపం పిచ్చివేషాలు వేసి అదరగొట్టేశాను. మంచివాడే. వాళ్ళ డాడీమీద కోపంతో ఇలా ప్రవర్తించాడు. కాని నిజంగా కాదు....ఇలా ఆలోచించేసరికి ఆమెలో ఎక్కడలేని ప్రేమ. జాలి పుట్టుకొచ్చాయి.

ఆమె తిన్నగా తన నెచ్చెలి అయిన ఊర్మిళ దగ్గర దిగింది. వారిరువురు బెంగుళూరులో మూడు సంవత్సరాల కలయికలో దోస్తులయిపోయారు! ఊర్మిళ ఊటీ పబ్లిక్ స్కూల్‌లో టీచర్.

రేఖ అక్కడ దిగిన గంటన్నర తరు

మనిషిని
ఆహ్లాద పరిచేది
వసంత ఋతువొక్కటే!
కానీ–
అందరినీ అన్నివేళలా
ఆహ్లాద పరిచేది
'అనురాగ గంగ'
నవలా రచయిత్రి
యద్దనపూడి
సులోచనా
రాణి
సరికొత్త నవల
ఋతువులు
నవ్వాయి
రూ. 20/-
ఇప్పటికే చదివి వుండపోతే–
వెంటనే కొని చదవండి!
'మళ్ళీ మళ్ళీ చదవాలనిపించే
నవల కాబట్టి అరువు తెచ్చు
కోకండి! అరువు ఇవ్వకండి!'
ఇది ఎమెస్కో వారి ఉవాచ!
ప్రతులకు:
ఆంధ్రప్రదేశ్
బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతిరోడ్,
సికింద్రాబాద్–
500 003

వాత కాఫీ కప్పు చేతిలో ఉండగా కుర్చీలో వెనక్కి వాలి సంగతంతా పూసగుచ్చినట్లు వివరించి చెప్పింది. ఆ రోజు ఊర్మిళ స్కూల్‌కి సెలవు పెట్టి రేఖ వివరాలన్నీ వింటూ కూర్చుంది.

అన్నీ విన్నాక ఊర్మిళ "మరి మీ ఆయన ఇక్కడ ఎక్కడ ఉంటాడో తెలుసా?" అని అడిగింది.

రేఖ తల ఊపి "ఆ తెలుసు. వచ్చే టప్పుడు మా మామగారు ఇక్కడ ఉన్న బంగళా అడ్రస్ ఇచ్చారు". అడ్రస్ చెప్పింది.

ఊర్మిళ "ఆ బంగళా ఎక్కడో లేదు— ఈ దిగువ ప్రక్కనే ఉంది. మరి నువ్వి ప్పుడు అక్కడకుపోక ఇక్కడ దిగావేమే?" అంది.

రేఖ నవ్వి "ప్రయాణంచేసి వచ్చాను కదే? మొఖం చూడు ఎలా తయారైందో! శుభ్రంగా స్నానం చేసి ఫ్రెష్‌గా వెళ్దామని" అంది.

ఊర్మిళ పెదాలు దగ్గరకు చేర్చి, "ఓహో మీ ఆయన ముందు దేవకన్యలా కళకళ లాడుతూ దర్శనమివ్వాలి కాబోలు" అన్నది.

రేఖ ముద్దుముద్దుగా అవును అని తలూపింది.

మరో మూడు గంటలు గడిచాక దాదాపు సాయంత్రం అయిదవుతుండగా మల్లీనా దుస్తులలో సొగసులు నింపుకుని కొండ మల్లె పూవులా ఫ్రెష్‌గా తయారయింది రేఖ.

ఇద్దరూ కలసి బయలుదేరారు. సందు చివర ఊర్మిళ ఆపి అక్కడున్న పూలు ఓ పెద్ద పొట్లం కట్టిచ్చింది.

"ఎందుకే? నేను పెట్టుకోను" అంది రేఖ.

ఊర్మిళ నవ్వి "సీ వెధవ వేషాలు చాలు. ఇవి పెట్టుకోకు, మీ ఆయనకివ్వు" అంది.

రేఖ రెండు బుగ్గలు ఎర్రగా కందిపోయాయి. ఆమె ఆ పొట్లం పుచ్చుకుని "నువ్వికవెళ్ళిపో. నేను వెళ్తాను. మళ్ళా రేపు కలుద్దాం" అని ఊర్మిళ చూపించిన బంగళావైపు పరుగెత్తింది.

ఊర్మిళ నవ్వుకొని 'భలే వింత జంట' అనుకుంటూ వెళ్ళిపోయింది.

* * *

ప్రకృతి సంధ్యాదేవి ఒడిలో సోలిపోతోంది. కొండలు గంభీరంగా మునీశ్వరుల్లా తపస్సు చేసుకుంటున్నాయి. పొగమంచును చీకటి కమ్మేస్తోంది.

"ది వామేజ్" సినిమాలో రిచర్డ్ బర్టన్‌లా గంభీర వదనంతో కిటికీలోంచి కొండలకేసి చూస్తూ "పాపం అలా ఒంటరిగా ఆడపిల్లని వదిలేసి రావటం మగతనం అనిపించుకోదు. ఎంత పిచ్చిపని చేశాను! ఏం చేస్తోందో కనుక్కుందామంటే ఫోన్ లైన్ కట్ అవుతోంది—' వసంత్ ఊదే సిగరెట్ పొగ అతని హృదయావేదనను ప్రస్ఫుటం చేస్తోంది.

సరిగ్గా అదే సమయానికి వినిపించింది తలుపెవరో భళ్ళున తెరచినట్లు. వెనక్కి తిరిగి చూశాడు.

చేతిలో పొట్లాన్ని మంచంమీద విసిరి "డాళింగ్" అంటూ ఆర్తిగా వసంత్‌కేసి పరుగెత్తింది రేఖ.

అతను బ్రహ్మాండం మింగేంతగా తెరిచాడు నోరు. ఆశ్చర్యం. ఆత్రుత. ఆనందం. హాయి అంతా హృదయంలో చేరి ఉక్కిరి బిక్కిరి అయి చెట్లు గిర్రున తిరుగుతున్నాయి. పువ్వులు ఆనందంగా నవ్వాయి. కన్నులు విచ్చుకున్నాయి. పెదవులు ఆనందంతో వణికాయి. కన్నులు. పెదవులు. నిశ్చలమైన ప్రకృతి. నిశ్శబ్దం. గిలిగింతలు పెట్టే చలి.

ఒక్కసారిగా ముందుకు సాగిన అతని చేతుల్లో రేఖ వాలిపోయింది. అతని పెదవులు ఆమె కళ్ళను. పెదవులను ఆత్రుతగా చుంబించాయి. ఆమె చేతులు అతని జుత్తులో వేళ్ళు పోనిచ్చి ప్రేమగా నిమిరాయి. గదిలో ఇద్దరూ ఆ సంధ్య వేళ గీచిన ఒక రేఖలా కలసిపోయారు.

కిటికీలోనుంచి లిల్లీపూలు సువాసనలు వెదజల్లాయి. ప్రక్కమీద విసిరిన పొట్లం లోని పూలు పక్కంతా విరజిమ్మబడ్డాయి. కాగితం అడ్డమెందుకని ఫాన్ గాలికి ఎటో ఎగిరిపోయింది.

ఓ రెండు గంటల తరువాత ఆమె చెప్పిందంతా విని కురులను ప్రేమగా సవరిస్తూ "నేను నిజంగా కోరుకున్న స్త్రీవి నువ్వే. నువ్వింకా అభిమానం తెచ్చుకుని నన్ను వదిలేసి వెళ్ళిపోతావేమోనని.." అంటూండగానే ఆమె పెదాలు అతని పెదాలను మూసేశాయి.

* * *

ఇక్కడో చిన్న విషయం. కొన్ని పరమచెత్త నవలలు. సినిమాలు వాస్తవ జీవితం పట్ల నిస్పృహను కలిగించి విచక్షణా జ్ఞానాన్ని. వివేకాన్ని తగలబెట్టేస్తాయి. మరికొన్ని నవలలు. సినిమాలు వాస్తవికతకు దూరమైనా మనోధైర్యాన్ని. మానసిక చైతన్యాన్ని కలిగిస్తాయి. ●

## అర్ధమైన కథ

ముకుందం పద్మాక్షిని ప్రేమించేడు. గాఢంగా ప్రేమించేడు! మనసు నిండుగా ప్రేమించేడు. కనుల నిండుగా ఆరాధించేడు. హృదయ పీఠం మీద ప్రతిష్టించి పూజించేడు. పద్మాక్షికి రాసేడు ప్రేమలేఖ. "దడిగాషిని మనసిరా" పద్మాక్షి రిప్లయ్ ఆఖరికి పద్మాక్షి అతడ్ని పెండ్లాడింది. ముకుందానికొకటే సందేహం— తాను గాడిదకదా పద్మాక్షి దృష్టిలో. మరి తన నెందుకు పెండ్లి చేసుకున్నట్టు! ఈ ప్రశ్నతో వేధించేడు పద్మాక్షిని. ఆవిడ నోరు మెదపలేదు. కాలం గడుస్తోంది. ముకుందం ప్రశ్న మాత్రం సమాధానం దొరక్క ఒంటరిగానే మగ్గుతూవస్తోంది. అతడు ముగ్గురు పిల్లల తండ్రయ్యేడు. పిల్లలు యెదిగేరు. అతడి ప్రశ్న మరింత నిగ్గుదేరింది గాని సమాధానం మాత్రం దొరకలేదు. ముకుందం ముదుసలి ముకుందయ్యగారయ్యేడు. పద్మాక్షి పద్మమ్మగా



రయింది. అప్పుడు పద్మమ్మగారు నోరు మెదిపేరు! "అందుకనే.... పెళ్ళాడే"నని. ●

## దేశం

వాడు
గోడమీద
తన నీడలో మేకులు
దిగ్గొడుతున్నాడు
ఏం చేస్తున్నావోయ్?
మన దేశం బొమ్మగీస్తున్నా
సార్!

—కె. బి. గోపాలం